# ఎన్నికల హామీలన్నింటిని ఖచ్చితంగా నెరవేరుస్తాం- మంత్రి బిసి





**నంద్యాల, మే 27,ప్రభాతవార్తప్రతినిధి** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేర్చి తీరుతామని రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. మూడు రోజుల పాటు కడపలో తెలుగు దేశం పార్టి ఏర్పాట్లు చేసిన మహానాడు కార్యక్రమము అట్టహాసములో ప్రారంభము అయింది. మొదటి రోజులు జాతీయ అధ్యక్షని, జాతీయ కార్యదర్శి పలుకుతో ఎంతో అర్భాటముగా మహానాడు కార్యక్రమము ప్రారంభమైంది. మొత్తం వైయస్అర్ కడప అంతా పసుపు మయం అయింది. అయితే మొదటి వరుణుడు కరునిస్తాడో లేదాఅని నాయకులు కొందరు టెక్షన్ పడ్డారు కాని నాయకలు టెక్షన్‌కు వరునుడు కూడా కరునించడము వర్షము కూడా అగిపోవడము సభ ఎంతో ఘనంగా ప్రారంభము అయింది. అందులో బాగంగా రాష్ట్ర మంత్రి బిసి జనార్దనరెడ్డి కార్యకర్తలకు మహానాడు మెటీరియల్ అందిస్తు ఎవరు అధైర్య పడాల్సిన అవసరము లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. ముఖ్యంగా నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజక వర్గంనుండి మొదటి రోజునే అదిక సంఖ్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు. దీనితో ఎక్కడ చూసిన బిసి వాహనాలే కనిపించడము జరిగింది.


కర్నూలు । నంద్యాల

వార్త

28 మే 2025 బుధవారం పేజీలు 4


# ఆర్ఎంపిలు అన్ని చేస్తారు..!?

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపి డాక్టర్లు!
- చదివింది తక్కువే అయినా వారికున్న చేతివాటం అదుర్స్
- సర్జరి తప్ప అన్ని వైద్యసేవలు అందిస్తున్నారు
- వారి వైద్యసేవలు తెలుసుకుంటే ఒళ్లుగగుర్పాటే



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆర్ఎంపి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి అలాంటి వారు ఇంజక్షన్లు వేస్తున్నారు, సెలైన్ బాటిల్స్ పెడుతున్నారు. మోకాళ్ల నొప్పులు తగ్గడానికి మోకాళ్ల లోపల ఇంజక్షన్లు వేస్తు న్నారు. స్టెబిలైజర్స్ క్లీనిక్‌ల లోనే వినియో గిస్తున్నారు. ఇలాంటివి చొప్పుకుంటే పోతే చేంతాడంతనే ఉంది. ఇలాంటి ఆర్ఎంపి డాక్టర్ల మీద నిఘా ఉంచాల్సిన అధికారులు కళ్లు మూసుకుని నిద్రపోతున్నారనేది చర్చినీయాంశం. జిల్లా ఉన్నతాధికారులకు అందించాల్సిన ముడుపులు నెలకు అరలక్ష పైనే ఉన్నాయంటే ఎవరైనా నమ్ముతారా?ఈ ముడుపులు కేవలం ఉన్నతాధికారులు తమ వైపు చూడకుండ ఉండడం కోసం ఆర్ఎంపి డాక్టర్లు జిల్లా అధికారులకు చేరవేస్తారన్నది నిజమేనా? జిల్లా ఉన్నతాధి కారులు ఆర్ఎంపి డాక్టర్ల క్లీనిక్‌లను ఎన్నిరోజులకు ఒకసారి తనిఖీలు నిర్వహిస్తున్నారు, ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆర్ఎంపి డాక్టర్ల వైపు ఎందుకు జిల్లా అధికారులు దృష్టి సారించడం లేదు అన్నది ప్రశ్న. ఏడాది క్రితం సాంబవరం గ్రామానికిచెందిన ఏడేండ్లపాపకు ఒక ఆర్ఎంపి వైద్యుడు వైద్యం చేసి పొట్టనపెట్టుకున్నాడు అన్న సంగతి ఎంతమందికి తెలుసో తెలియదో కాని అతను ఇచ్చిన ఇంజక్షన్ వికటించడం వల్లనే పాప మృతిచెందింది. ఇలాంటి ఘటనలు నంద్యాల పరిసర ప్రాంతాల్లో కోకొల్లలు. గతవారం ఆర్ఎంపి డాక్టరు బారిన పడి ఒక వ్యక్తి మరణించిన సంగతి విదితమే.

• వివరాలు 2లో

# ఉపాధి హామిలో.. దోపిడి..!

- వెంకటగిరిలో తెలుగు తమ్ముళ్ల పెత్తనం..!
- పనులు చేయకుండానే.. ఖాతాల్లోకి నిధుల మళ్లింపు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- భారీ ఎత్తున పక్కదారి పట్టిన నిధులు
- అవినీతిపై నిఘుతెల్చాలని స్పందనలో ఫిర్యాదు చేసినా.. ఫలితం శూన్యం



**వలసల నివారణలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో సాగే ఉపాధి హామి పథకం ( ఎన్ఆర్‌జిఎస్) ఆచరణలో పథకం ఆశయం నీరుగారుతోంది. కూ గ్రామాలల్లో సైతం పనుల్లేని వారికి పనులు చూపించి వలసలను నివారించేందుకు ప్రతి ఏటా పాలక ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద కూలీలుగా చేరే వారికి జాబ్ కార్డులను అందజేస్తూ వారికి పనులను కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇలా ఉపాధి హామి పథకం ద్వారా విడుదలయ్యే నిధులతో కూలీలతో పనులను చేయిస్తూ వారికి ప్రతి నెల బ్యాంకుల ద్వారా నగదును డ్రా చేసుకునే వెసలుబాటును కల్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ పథకం నిర్వహణపై ఆయా మండల స్థాయి అధికారితో పాటు ఉపాధి హామి నిర్వహణ అధికారుల పర్యవేక్షణలతో గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ఫిల్డాఫీసర్ల సూపర్‌వైజింగ్‌లతోను, మేటీల మస్టర్‌రోలతోనూ పనుల నిర్వహణలు సాగిస్తున్న విషయం కూడా విదితమే. కాగా ఈ పథకం కింద ప్రతి ఏటా కోట్లాది రూపాయలు విడుదల కావడంతో ఈ పథకంపై రాజకీయ పార్టీల జోక్యం చేసుకోవడంతో పాటు వారికి వరంలా మారిందని కూడా చెప్పవచ్చు. అందుకే ఈ పథకంపై అజమాయిషి పెరగడంతో పథకం ఆశయం నీరుగారి పోవడమే గాక .. మొత్తంగా వారి కనుసైగల్లో నిర్వహణ సాగడంతో పథకం గాడి తప్పందని ఆయా గ్రామాల ప్రజలతో పాటు ప్రజా సంఘాలు గొంతెత్తుతున్నాయి.**

**కోడుమూరు,మే 27, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామాన్ని నిదర్శనంగా తీసుకో వచ్చు. ఈ గ్రామంలో కూటమి ప్రభుత్వ అండదండలు తమకే ఉనా న్నయని నమ్మబలుకుతూ ఇక్కడున్న తెలుగుతమ్ముళ్ల ఉపాధి పథకం కింద సాగే పనుల నిర్వహణలను తమ చేతుల్లోకి తీసుకొని పెత్తనం సాగించడంతో స్థానికులంతా పెదవిరుస్తున్నారు. దీంతో వారిక్కడ చెప్పిందే వేదంగా మారింది. ఇక చూసుకో అన్నట్లుగా వారు కూడా జాబ్ కార్డులు పొంది పనులు చేయకుండానే పనులు చేసినట్లు మస్టర్లు వేసుకొని ఉపాధి నిధులను పొందుతున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అలాగే మరోక లీడర్ గ్రామంలో లేక పోయినా ప్రతి రోజు పని చేసినట్లుగా హాజర్ వేసుకొని నగదును డ్రా చేసుకోవడంపై గ్రామంలో దుమారం రేపుతోంది. అంతే గాక మరి కొందరు కూడా పనులు చేయకుండానే వారి పేర్లను మస్టర్‌లో నమోదు చేసుకొని బ్యాంకుల నుంచి నగదును డ్రా చేసుకోవడం గమనార్హం. ఇలా ప్రతి రోజు ఇక్కడ జరిగే ఉపాధి హమి పథకం కింద జరిగే పనుల్లో పట్టుమని పది మంది కూడా పనులు చేయడం లేదన్న ఆరో పణలు బహిరంగంగా వినిపిస్తు న్నాయి. గ్రామంలో పనులు చేయ కుండానే ఉపాధి నిధులు పక్కదారి పట్టుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**వెంకటగిరిలో జరిగిన పనులపై విచారణ చేపట్టాలని స్పందనలో ఫిర్యాదు ః** వెంకటగిరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హమి పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ గ్రామానికి చెందిన రామదాసు అనే వ్యక్తి 4.3.2025న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందనలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో టీడీపీ నాయకున్నంటూ బోయ రాజు అనే వ్యక్తి గ్రామంలో లేకున్న ఉపాధి హామి పథకంలో జాబ్ కార్డు నెంబర్ 020914 పొందాడని ఆరోపించాడు. అదే విధంగా అనుగొండ శ్రీరాములు కోడుమూరులో డాక్యూమెంట్ రైటర్‌గా పనిచేస్తూ ఇక్కడ ఆయన పేరు మీద 020920 అనే నెంబర్‌పై జాబ్ కార్డును పొందాడ న్నారు. ఇదే మాదిరిగానే మరో కొంతమందైన కోడుమూరులో ఒక ప్రైవేట్ విద్యా సంస్థల్లో టీచర్‌గా పనిచేస్తున్న తుమ్మాలూరు లక్ష్మీదేవి జాబ్ కార్డు నెంబర్ 020087, డ్యాక్యూమెంటరీ దగ్గర టైపిస్టుగా పనిచేసే దస్తగిరి జాబ్ కార్డు నెంబర్ 020045,అలాగే కోడుమూరులో ఫైవ్‌స్టార్ అనే ఫైనాన్స్ సంస్థలో పనిచేసే గంగన్న గారి రామగిడ్డయ్య జాబ్ కార్డు నెంబర్ 20096, కర్నూలులో డాక్యూమెంట్‌రైటర్‌గా పనిచేసే గంగన్న గారి రవి జాబ్ కార్డు నెంబర్ 02084,కిసాన్ మాల్ మేనేజర్‌గా పనిచేసే రామ చంద్రుడు అనే వ్యక్తి...

• వివరాలు 2లో

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం.. రూ.3.74కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,మే27,ప్రభాతవార్త** శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు మంగళవారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,74,99,234/-ల నగదు రాబడిగా లబించింది.కాగా ఆలయ హుండిల రాబాడిని భక్తులు గత 28 రోజుల్లో సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 120 గ్రాముల 100 మిల్లిగ్రాముల బంగారం,4కజిల 260 గ్రాముల వెండి లబించాయి.అదేవిధంగా 377-యుఎస్ఏ డాలర్లు,15ఆస్రే ్టలియా డాలర్లు, 21-కువైట్ దినార్,200యుకే పౌండ్స్,25 సింగపూర్ డాలర్లు,10-కెనడా డ ా ల ర ్ ల ్లు , 30-ఈరోస్,1000-వియత్నాండాంగ్స్,44-మ లేషియా రింగిట్స్,1000-జపాన్ ఎన్స్,10 మాల్దీవులు రుఫియాస్ మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు,డిఈఓ ఆర్.రమణమ్మ, అధికారులు,పర్యవేక్షకులు,సిబ్బంది,శివసేవకులు



# మళ్లీ కరోనా..!

- చాప కింద నీళ్లులా కరోనా రిటర్న్స్..
- అప్రమత్తం చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం..
- జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రమాదం..
- తస్మాత్తు జాగ్రత్త అంటున్న వైద్యులు..



**కోసిగి, మే 27, ప్రభాతవార్త**

కనుమరుగై పోయిందనుకుంటున్న వేళ..కరోనా రీ ఎంట్రీ..మళ్లీ కలకలం రేపుతోంది..కొత్త రూపంలో పంజా విసురుతోంది..దేశ వ్యాప్తంగా పెరుగుతున్నకరోనా కేసులే అందుకు నిదర్శనం..ముఖ్యంగా మానవ సంబందాలపై విపరీతమైన ప్రభావాన్ని చూపి ప్రజల జీవన స్థితిగతులను మార్చి వేసిన కరోనాఆనాటి పరిస్థితులు తిరిగి రాబోతున్నాయి అంటూ ప్రభుత్వ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలు వణికి పోతున్నారు.. గడిచిన జ్ఞాపకాలనునెమరు వేసుకుంటూ నాడు పడిన ఇబ్బందులను గుర్తు చేసుకుంటూ నేటి పరిస్థితులను అంచనా వేసుకుంటూ నమ్మిన దైవాన్ని వేడుకుంటూ కాలాన్నివెలుబుచ్చుతున్నారు..

పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణాల్లో కరోనా కేసులు నమోదు అవుతున్నాయి.. ఈ క్రమంలోనే కరోనా రెండు కొత్త వేరియంట్లను వైద్య నిపుణులుగుర్తించారు..దేశంలోనే అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కరోనా ఇన్ఫెక్షన్లు వెలుగులోకి వస్తున్నాయి.. కేరళలో 200 మందికి పైగా కరోనా లక్షణాలు ఉన్నట్లుగుర్తించారు.. దాంతో ఆసుపత్రులలో మాస్కులు తప్పనిసరి చేసింది కేరళ ప్రభుత్వం..అలాగే మహారాష్ట్రాలోనూ కరోనా కేసుల సంఖ్య భారీగాపెరుగుతోంది.. ఒక్క ముంబాయిలోనే ఈ నెలలో 95 కేసులు నమోదు కావడం గమనార్హం..ఇక ఢిల్లీలో 24 గంటల్లో 23 కేసులు నమోదు కాగా,కర్ణాటకలో 35 కేసులు నమోదు అయినట్లు వైద్యుల ద్వారా తెలుస్తోంది..తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ కరోనా కలవరం మొదలైంది.. తెలంగాణాలో తొలి కరోనా కేసు నమోదు కాగా కూకట్‌పల్లిలోని ఓ డాక్టర్‌కు కరోనా పాజిటివ్ అని తెలుస్తోంది..దీంతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం వెంటనేగాంధీ ఆసుపత్రిలో 25 పడకల వార్డును సిద్ధం చేసింది..ఆంధ్రప్రదేశ్‌లో కూడా కరోనా కేసులు టెన్షన్ పెడుతున్నాయి.. విశాఖలో 2 కేసులు,కడపలో రెండు కేసులు నమోదవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది..అప్రమత్తమైన వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు విశాఖ జీజీహెచ్‌లో కరోనా ప్రత్యేకవార్డును ఏర్పాటు చేసారు..

ఇక దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలెర్ట్ చేసింది.. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది.అయితే ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు కేవలం స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది..

కోవిడ్ జెఎన్.1 వేరియంట్ అన్ని లక్షణాలు మునుపటిలాగే ఉన్నాయని..దగ్గు, జలుబు, తలనొప్పి, తేలికపాటి జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తాయనిప్రముఖ వైద్యులు వివరిస్తున్నారు.. రోగులలో శ్వాసకోశ సమస్యలు కనిపించడం లేదని, కరోనా ఒక వైరస్ అని.. ఈ వైరస్ ఎప్పటికీ పూర్తిగా పోవుఅని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.. వైరస్ ఎప్పటికప్పుడు కనిపిస్తూనే ఉంటుందని, వైరస్ తనను తాను సజీవంగా ఉంచుకోవడానికి పరివర్తనచెందుతూనే ఉంటుందని ఈ క్రమంలోనే కొత్త వైవిధ్యాలు కూడా వస్తూనే ఉంటాయన్నారు.. కానీ జె.ఎన్ 1 కొత్తది కాదని, ఇది పాత వ్యాధి అనితెలియజేస్తునా న్నరు..దాని లక్షణాలతో గణనీయమైన తేడా లేదని

# భవనాశి వాగు ఉప్పొంగుతే.. రాకపోకలు బంద్..!

: ప్రభుత్వాలు మారీనా.. రహదారుల రాతమారడం లేదు
: వర్షాకాలంలో ఇబ్బందులు పడక తప్పడం లేదంటున్న గ్రామీణ ప్రజలు
: నూతన బ్రిడ్జి నిర్మాణాలు చేపడితే తప్పా శాశ్విత పరిష్కారం జరగదు
: ఆత్మకూరు - కొత్తపల్లి - కురుకుంద గ్రామాలకు తప్పని ఇబ్బందులు



ఫైల్‌ఫోటో

**ఆత్మకూరు,మే27,ప్రభాతవార్త:** ఎడతెరపిలేని వర్షాలతో ఏ క్షణమైన భవనాశివాగు ఉప్పొంగితే రాకపోకలు బంద్...! కావడం తప్పనిసరి వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే ప్రజలకు వరదనీటితో ప్రయాణం ముందుకు సాగడం జరగదు. ప్రభుత్వాలు మారీన రహదారుల వ్రాత మారడం లేదు. శతాబ్దాలు గతించిన నేటికి అభివృద్దికి నోచుకోని గ్రామీణ ప్రాంతాల ఉన్నాయని చెప్పవచ్చు. కేవలం భవనాశివాగుపై రెండు బస్సులు వేళ్లే విదంగా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే కేవలం ఒక బస్సు మాత్రమే వెళ్లే విదంగా భవనాశి వాగు ఉండడంతో ప్రతి సంవత్సరం వర్షం వచ్చిన ప్రతిసారి వరద ప్రభావం చూపిస్తునే ఉంటుంది. ఈ ప్రభావంతో చుట్టు పక్కల గ్రామీణప్రాంతాలైన కొత్తపల్లి మండలానికి ఇదే ప్రధాన రహదారి మార్గం కావడంతో 3వాగులు కలిసే ప్రదేశం భవనాశి వాగు సరైన రహదారులు లేక వర్షాకాలంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆత్మకూరు చివారులోని భవనాశివాగు ప్రదేశంలో మరో బ్రిడ్జిని నిర్మిస్తే వరదనీటిని నివారించి వాహనదారులు ప్రయాణం కొనసాగించే విదంగా ఉంటుంది. వర్షాకాలంలో విద్యార్థులకు, ప్రయాణికులకు తప్పని తిప్పలుగా మారుతుంది. వర్షాకాలంలో ఉప్పొంగే భవనాశివాగుతో పాటు ఇతర ప్రాంతాలలో వాగులు పారే ప్రదేశాని ప్రభుత్వాలు గుర్తించి అక్కడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వాని కోరుతున్నారు. సంవత్సరాలు గతించిన నేటికి కొన్ని గ్రామాలు, పట్టణాల సరిహద్దులో రాకపోకలకు అంతరాయం కలుగుతనే ఉంది. వర్షాకాలంలో వరద ప్రవహానికి గురవుతున్న ప్రజల కష్టాని తెలుసుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు చొరవ తీసుకోని వరదలను నివారించే దిశగా అడుగులు వేస్తే ప్రజలకు మెలుచేసే వారు అవుతారు. లేకపోతే భారీ వర్షాలు కొన్నికాలనీలు జలమయం కావాల్సిందే. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే భారీ వర్షాల వాగులు,వంకలు దాటుకుంటే వేళ్లే విదంగా వాహనదారులకు, ప్రయాణికులకు చొరవ తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



ఫైల్‌ఫోటో

# నిబంధనలు చెర(బట్టీ)..!

- రోడ్లపక్కనే ఇటుక బట్టీలు
- చెరువుల నుంచి అక్రమంగా మట్టి తరలింపు
- గాలి కాలుష్యంతో ఇబ్బందులు
- తనిఖీల ఊసెత్తని అధికార యంత్రాంగం
- జీఎస్టీ..ఎగ్గొట్టి
- ప్రభుత్వ ఆదాయానికి గండి







**ఎమ్మిగనూరు క్రైం, మే 27 ప్రభాతవార్త:** "ఎమ్మిగనూరు నియోజకవర పరిధిలో రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇటుకల బట్టీలు ఇది. ఇలాంటివి ఈ మార్గంలో పదుల సంఖ్యలో ఉన్నాయి. దాదాపుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో పని చేస్తున్న అన్ని శాఖల అధికారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా అధికారుల ప్రయాణం కూడా ఇటే. కానీ, బట్టీల నుంచి వచ్చే దట్టమైన పొగ, ఇటుకల తయారీకి గుట్టలుగా నిల్వచేసిన మట్టి అధికారులెవరికీ కనిపించదు. బట్టీల నిర్వహణకు ఉన్న అనుమతుల గురించి అడిగే వారేలేరు. కనీసం జీఎస్టీ వసూలు జరుగుతుందో..లేదో..ఎవరికి తెలియదు. నిరభ్యంతర పత్రాలు లేకున్నా పంచాయతీలు పట్టించుకోవు..అసలు వీటికి ఏఏ అనుమతులు ఉండాలో స్థానిక అధికారులకే స్పష్టత లేదు.మాకు సంబంధం లేదంటే..మాకు సంబంధం లేదు అంటూ ఒకరిపై ఒకరు అధికారులు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఇటుక బట్టీలపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.మరి జిల్లా కలెక్టర్ గారే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు."

ఎమ్మిగనూరు పట్టణం, మండల పరిధిలోని ప్రధాన రహదారులను అనుకొని పదుల సంఖ్యలో ఇటుక బట్టీలు ఉన్నాయి. వీటి నిర్వహకులు కనీస నిబంధనలు పాటించడం లేదు. ఇటుకల తయారీ కోసం అవసరమైన మట్టిని చెరువుల్లో ఎక్కడపడితే అక్కడే తవ్వి తరలించి నిల్వ చేసుకున్నారు. అలాగే ఇటుకలను కాల్చేందుకు అవసరమైన కలపను కూడా అక్రమంగా తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా వేప ఇతర చెట్లను నరికేస్తున్నట్లు సమాచారం. ఆటవీ ప్రాంతం నుంచి కలపను దొంగచాటుగా తీసుకొస్తున్నట్లు సమాచారం. ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికుల సంఖ్యను బట్టి కార్మిక శాఖ లైసెన్స్‌లు అందిస్తుంది. కొన్ని బట్టీల్లో లైసెన్స్‌లు లేకుండానే కార్మికులతో పని చేయిస్తున్నట్లు సమాచారం. ఇంకొన్ని చోట్ల పని చేస్తున్న కార్మికుల సంఖ్య కంటే తక్కువ మందిని చూపించి లైసెన్స్‌లు పొందుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

- ఇవీ నిబంధనలు..!

నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలను జనవాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. సాగుకు అనుకూలంగా లేని భూములను లీజుకు తీసుకోవాలి. పంచాయతీ నుంచి నిరభ్యంతర పత్రం తప్పని సరి. ఎకరా కంటే ఎక్కువ భూమిలో బట్టీలను నిర్వహిస్తే ఆ భూమిని వ్యవసాయేతరగా మార్చుకోవాలి. ఇటుకల తయారీకి వాడే మట్టిని తవ్వేందుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. ఇటుకను కాల్చేందుకు వాడే కలప సేకరణకు అనుమతులు తీసుకుని చెట్లను నరకాలి. బట్టీల నుంచి పొగతో పాటు కార్బన్‌డయాక్సైడ్ ఎంత పరిమాణంలో విడుదలవుతుందో పరీక్షలు చేయించాలి. పర్యావరణానికి నష్టం లేదన్న ధ్రువపత్రం పొందాలి. కాలుష్య నియంత్రణ మండలి సూచనలకు అనుగుణంగా బట్టీలను కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలి. ఇటుక విక్రయించేందుకు జీఎస్టీ చెల్లించాలి. అక్కడ పని చేసే కార్మికులకు చట్ట ప్రకారం జీతాలు, సదుపాయాలు కల్పించాలి.

• వివరాలు 2లో

## జపాన్‌తో కాదు... చైనాతో పోటీపడండి

- జూన్ 2న రాష్ట్రవ్యాప్త అందోళనలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**కర్నూలు హాస్పిటల్, మే 27, ప్రభాతవార్తః** భారతదేశం ఆర్థికంగా జపాన్ దేశం కంటు ముందుందని మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత భారత దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రపంచంలోని దేశాలతో పోల్చుకుంటే భారతదేశం జిడిపి జపాన్‌కంటే ముందుదని ఎన్డీయే భాగస్వాములైన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్‌లో మోడీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారని జపాన్‌తో కాదు ప్రపంచంలో రెండోస్థానంలో ఉన్న చైనాతో పోటీపడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. మంగళవారం సిఆర్ భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జపాన్ జనాభా 12 కోట్ల 30 లక్షలు, భారతదేశ జనాభా 140 కోట్లు ఉందన్నారు జపాన్‌దేశ జిడిపి 4.186 కాగ, భారతదేశ జిడిపి 4.187 ఉందని జనాభా ప్రకారం 134 కోట్లు జనాభా ఎక్కువగా ఉన్న మన జిడిపికి వారి జిడిపికి వ్యత్యాసం చాల తక్కువగా ఉందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసువుల ధరలు తగ్గించారా, దేశంలో నిరుద్యోగం తగ్గించారా, విదేశాల్లో ఉన్న నల్లడబ్బును తెచ్చారా అని ప్రశ్నించారు. పాకిస్తాన్‌తో యుద్ధం ఎందుకు విరమించారో సమాధానం చెప్పాలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌చేబితే యుద్ధం విరమిస్తారా అని దేశ పరువు ప్రతిష్టలు దిగజార్చారన్నారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్ ఆమెరికా మధ్యవర్తిత్వంను ఏమా త్రం లెక్కచేయకుండా వ్యతిరేకించారన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప జిల్లా కార్యవర్గసభ్యులు కె జగన్నాధం, జి చంద్రశేఖర్, నగర సహాయ కార్యదర్శులు సి మహేష్, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# యోగా ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యం



**బనగానపల్లె, మే 27, ప్రభాతవార్తః** యోగా ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యం, మనసు ప్రశాంతంగా ఉంటుందని బనగానపల్లె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత మంగళవారం తెలిపారు. అనంతరం ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖ అదేశాల మేరకు మే 21, జూన్ 21 వరకు కళాశాలలో యోగాసానాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. యోగా అనేది జీవితంలో ఒక భాగమని దీనిని నిత్యం అచరించడం ద్వారా శారీరక,మానసిక, అధ్యాత్మిక ఆనందాన్ని పొందవచ్చని ఆమె తెలిపారు. యోగా వల్ల అనే వ్యాధులను నయం చేసి అసనాలు ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో నెల రోజులపాటు ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా అనే నినాదంతో కళాశాల యోగా శిక్షణ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. విద్యార్థుల్లో యోగా పట్ల అభిరుచిని పెంపొందించే అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని యోగాపై సమావేశాలు, శిక్షణ పోటీలు జరుగుతున్నాయన్నారు. దీనిలో భాగంగా డిగ్రీ కళాశాల యోగా మాస్టర్ తిరుపాలయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలు వేయించడం జరిగింది. ఈసందర్భంగా తిరుపాలయ్య మాట్లాడుతూ యోగా మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడుతుందని, అలాగే మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు. యోగాను విద్యార్థిని విద్యార్థుల్లో తీసుకెళ్లడంతో వారి మానసిక శారీరక వికాసానికి దారితీస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె బదేసాహెబ్, ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ ఎస్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఫిజిక్స్ లెక్చరర్ డా.ఎస్ మహమ్మద్ గౌస్, జ్వూలాజీ లెక్చరర్ ఆంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు చెర(బట్టీ)..!

**(మొదటి పేజీ తరువాయి ) : – పట్టించుకోని అధికారులు..?**
ఇటుక బట్టీలు నిబంధనలు పాటించకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఇటుకలు కాల్చినప్పుడు వస్తున్న దట్టమైన పొగతో కార్బన్‌డయాక్సైడ్ విడుదలవుతుంది. ఫలితంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఓజోన్ అణువును విచ్ఛిన్నం చేస్తుంది. హానికరమైన అతినీలలోహిత కిరణాలు వ్యాప్తి చెందడం ద్వారా మనుషులతో పాటు జీవరాశులకు హాని కలుగుతుంది. బట్టీలను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి. కానీ తనిఖీలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదని వాహన దారులు వాపోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ప్రశ్నిస్తే మాకు సంబంధం లేదు స్థానిక అధికారులే ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాల్సి ఉందని జీవో కాఫీలను చూపి చేతులు దులుపుకుంటున్నారు.

**– ప్రభుత్వ ఆదాయానికి గండి..!**
ఇటుకల తయారీకి లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరం. ఒక్కో ఇటుక బట్టి నుంచి క్యూబిక్ మీటరుకు రూపాయి చొప్పున భూ గర్భగనులు, జలవనరుల శాఖ వసూలు చేసినా రూ.కోట్లలో ఖజానాకు ఆదాయం సమకూరుతుంది. అదే విధంగా కలప కోసం చెట్లను తొలగించేందుకు అనుమతులు తీసుకుంటే చెట్టు విలువను బట్టి మొత్తాన్ని చలానా రూపంలో చెల్లించాలి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. నిత్యం కోట్లలో ఇటుక అమ్మకం జరుగుతుంది. కానీ కొన్ని బట్టీల యాజమాన్యంజీఎస్టీ మాత్రం చెల్లించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఇటుక బట్టీ వ్యాపారి రూ.లక్షల్లో జీఎస్టీని ఎగ్గొడుతున్నట్లు సమాచారం. ఇవేవీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం భారీగా ఆదాయాన్ని కోల్పోతుంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**– కాలుష్య నియంత్రణ మండలి, డిసిటిఓ అధికారులు వివరణ..!**
ఎమ్మిగనూరు పట్టణ, మండల పరిధిలోని ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలపై కాలుష్య నియంత్రణ మండలి అధికారిని వివరణ కోరగా బట్టీలపై చర్యలు తీసుకునే అధికారం మాకు లేదు..జీవో కాఫీ ప్రకారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, మండల తహాశీల్దార్, మునిసిపల్ కమిషనర్ల పై ఉంటుందని స్పష్టంగా వివరణ ఇవ్వడంతో పాటు జీవో కాఫీను కూడ పంపడం జరిగింది. బట్టీల జీఎస్టీపై డిసిటిఓ ను వివరణ కోరగా కొన్ని బట్టీలు జీఎస్టీ కట్టడం లేదు..మా పై స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేస్తే వాటిపై తనిఖీలు చేయడం జరుగుతుందని, వివరణ ఇచ్చే అధికారం నాకు లేదు మా పై స్థాయి అధికారిని అడగండని నిర్లక్ష్య సమాధానం చెప్పడం జరిగింది.

# ఉపాధి హామిలో.. దోపిడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జాబ్ కార్డునెంబర్ 020808 పొందారని ఫిర్యాదు చేశాడు. అదే విధంగా మధుక్రిష్ణ,సంధ్య,జగదీష్‌ల్లాంటి వారే గాక అనేక మంది ఇక్కడ జాబ్ కార్డులు పొంది ప్రభుత్వ సొమ్మును జేబుల్లోకి వేసుకుంటున్నారన్నారు. వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ప్రభుత్వ నిధులను జేబుల్లోకి వేసుకున్న వారి నుంచి రికవరి చేయాలని కూడా జిల్లాకలెక్టర్ ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై అప్పట్లోనే కోడుమూరు మండల స్థాయి అధికారుల సిపార్స్ చేసి వీటిపై తక్షణమే విచారణ చేసి ఆ నివేదికను జిల్లా యంత్రాంగంను పంపాలని ఆదేశించినా ఇంత వరకు అతీగతి లేక పోవడం గమనార్హం. గ్రామంలో జరిగే అవినీతిని బయటపెట్టినా కూడా అధికారుల్లో చలనం లేకపోవడంలో స్థానికులంతా కూటమి పాలనపై పెదవిరుస్తున్నారు.
ఎంపిడివో వివరణ ః తమకు వెంకటగిరి గ్రామంలో జరిగిన ఉపాధి హామి పథకంలో జరిగిన పనులపై ఇది వరకే రిపోర్టును తయారు చేసి నివేదికను జిల్లా యంత్రాంగంకు అందించానని కోడుమూరు ఎంపిడివో రాముడు సమాధానమిచ్చారు.

# ఆర్ఎంపిలు అన్ని చేస్తారు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది. ఇలాంటిచర్యలు ఇక ముందు అయినా చేపడతారా లేదంటే వారిచ్చే ముడుపులకు లొంగి కళ్లు మూసుకుని ఉంటారా అనేది వేచి చూడాల్సిన విషయం. గతనెలలో ఆర్ఎంపి వైద్యుల సన్మాన కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారి హాజరయ్యారు.వారిచే అన్ని సత్కారాలు పుచ్చుకున్నారు. అయితే ఆర్ఎంపి వైద్యుల క్లీనిక్‌లను తనిఖీలు నిర్వహించే సమయం జిల్లా ఉన్నతాధికారికి లేకపోవడం గమనార్హం.

# మహానాడుకు టిడిపి నాయకులు

**అవుకు, మే 27, ప్రభాతవార్తః**



బనగానపల్లె నియోజకవర్గం అవుకు పట్టణం నుండి టిడిపి పార్టీ నాయకులు ప్రత్యేక బస్సుల్లో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి నేతృత్వంలో అవుకు పట్టణంలోని టిడిపి నాయకులు రాష్ట్ర ఎస్టీ కార్యదర్శి వెంకటరమణ నాయక్, అవుకు మండల అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడపలోజరిగే మహానాడు సభకు బయలుదేరారు. టిడిపి పార్టీ నాయకులు జెండా ఊపి బస్సలు ప్రారంభించగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహానాడుకు తరలివెళ్లారు.

# మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణం ఎంతో అవసరం

**బ్రాహ్మణకొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు : డాక్టర్ మల్లు వెంకటరెడ్డి**



**నందికొట్కూరుటౌన్, మే 27, ప్రభాతవార్త :** మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణం ఎంతో అవసరమని నాటికి, నేటికీ యావత్ సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తూ ఉన్న గ్రంధరాజం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. నందికొట్కూరు మండలంలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ధార్మిక కార్యక్రమాలను మల్లు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలోని వివిధ పాత్రలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మఠం నిర్వాహకులు శ్రీనివాసులు, శ్రీ రామకృష్ణ సేవా అశ్రమం నిర్వాహకులు తిరుమలయ్య, కృష్ణాచారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవకులు అదినారాయణ, నరేష్ బాబు, గోవర్ధనమ్మ, భక్తులు పాల్గొన్నారు.

# యోగాతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

**గోనెగండ్ల, మే, 27, ప్రభాతవార్త**

యోగా తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అని ఎంపీడీవో మణిమంజరి ,ఈవోఆర్‌డీ అనంతశయన అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎంపీడీవో మణిమంజరి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామ పురవీదుల గుండా యోగా ప్రాముఖ్యతన వివరిస్తు సాగింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్రగా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామం లో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అందుకు ఆయా గ్రామాల అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు.త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇందరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం అంతా జూన్21లోపు పూర్తి చేయాలన్నారు.చివరిలో మంత్రాలయంలో 15వేల మందితో యోగా కార ్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కార్యదర్శులు,వెలుగు సిబ్బంది,సచివాలయం ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి?

**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణ చామకాల్వ సమీపంలోని సౌజన్యమోటార్స్ ప్రక్కన మంగళవారం గుర్తుతెలియని వ్యకి ్త మృతదేహం లభ్యమైంది. అనుమానాస్పద స్థితిలో మృతుడు ఉండటం గమనార్హం. తాగిన మైకంలో కాలువలో పడిపోయారా, మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తేలాల్సి ఉంది. మృతుడు ఎవరు, ఏ ప్రాంతానికి చెందిన వారు మృతికి కారణాలు ఏమిటన్నది పోలీసులే తేల్చాల్సి ఉంది.

# అధికారంలోకి వచ్చిన ఏడాదికే ఇచ్చిన హామీలను అమలు చేశాం ..!

**: సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారు**
**: మహానాడుకు తరలి వెళ్లిన మండల తెలుగుదేశం నాయకులు**



**పెద్దకడబూరు మే 27 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50 శాతం హామీలు అమలు చేశామని రాబోవు రోజుల్లో మరింత మంచి పాలన అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న లు అన్నారు సోమవారం కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు పెద్దకడబూరు మండలం నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసం పుట్టిన పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత 40 ఏళ్లుగా ప్రజలకు అండగా ఉందన్నారు కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా కడప గడ్డపై కనివిని ఎరగని రీతిలో మహానాడు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే దాదాపు 50 ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కింది అన్నారు ఇంకా తమ ప్రభుత్వానికి నాలుగేళ్ల సమయం ఉందని రాబోవు రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీనే నిలబెట్టుకుంటామన్నారు త్వరలోనే అన్నదాత సుఖీభవ తల్లికి వందనం మహిళకు ఫ్రీ బస్ పథకాలు అమలు చేసేందుకు సీఎం కృషి చేయడం జరుగుతుంది అన్నారు దీనిని ఓర్చుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు కూటమి ప్రభుత్వం హాయంలో రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మీసేవ అంజనేయులు మల్లికార్జున బొగ్గుల నరసన్న చిన్న తుంబలం వీరేష్ గౌడ్ నరసింహులు నరసప్ప నారాయణ చిన్నకడబూరు దశరథ రాముడు కలగట్ల లక్ష్మన్న నరసన్న జాలవాడి ముక్కన్నా కంబగిరి హెచ్ మురవని సత్య గౌడ్ రామలింగడు నరసయ్య గవిగట్టు బంగారయ్య హనుమంతు ఈరన్న బసలదొడ్డి కురువ కృష్ణ అయ్యప్ప యోహాన్ పీకలుబెట్ట ఈరన్న హోటల్ హనుమంతు నౌలేకల్ నరసింహులు నాగేష్ మనప్ప రాజు కంబదహాల్ మునెప్ప మల్దకల్ మధు రామాంజని హనుమాపురం ఈరన్న రంగన్న కల్లుకుంట తాయన్న సర్దార్ భాష రఫిక్ ముచ్చిగిరి వెంకటేష్ ఈరన్న దస్తగిరి తదితర గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు హాజరయ్యారు

# కడప జిల్లాకు మహానాడుకు తరలివెళ్లిన శ్రీశైలం నియోజకవర్గ తెలుగుతమ్ములు

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితో కలసి మహానాడు**



**ఆత్మకూరు, మే27, ప్రభాతవార్త:** స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకల సందర్భంగా టిడిపి పార్టీ ఆధ్వర్యంలో జరిగే మహానాడు కార్యక్రమానికి మంగళవారం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి కడప జిల్లాకు వెళ్లారు. వీరితోపాటు నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జీలు, టిడిపి సీనియర్ నాయకులు తరలి వెళ్లారు. మహానాడుకు వెళ్లే ముఖద్వారం ముందు నియోజకవర్గ నాయకులు ఎంఎల్ఏతో కలసి ప్రత్యేకించి మాట్లాడారు.. తెలుగు తమ్ములు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకల సందర్భంగా మహానాడు వేడుకలను ఇతర రాష్ట్రాలకు చాటిచెప్పే విదంగా 3రోజుల పాటు పెద్దఎత్తున్న కొనసాగించడం టిడిపి పార్టీకే గౌరవకారణమని కొనియడారు. శ్రీశైలం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున్న మహిళలు, టిడిపి నాయకులు, బూత్ కన్వీర్లు, క్లస్టర్ ఇంచార్జీలు హాజరవుతున్నారని వివరించారు. 3 రోజుల పాటు పండుగలాగ జరిగే మహానాడు వేడుకలకు హాజరుకావడంతో ఇక్కడ జరిగే కార్యక్రమాలలో టిడిపి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ మహానాడు వేడుకలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వరదరాజస్వామి ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డ్డి, యువ నాయకులు యుగందర్‌రెడ్డి, నాయకులు మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, ప్రకృద్దిన్, నాగార్జున, వెన్న శ్రీధర్‌రెడ్డి, షాబుద్దిన్, ఈశ్వర్, క్లస్టర్ ఇంచార్జీ సొంపల్లి వెంకటరావు తదితరులు పాల్గోన్నారు.

# యోగా సాధన జీవితంలో ఒక దినచర్య

**నందికొట్కూరు, మే 27, ప్రభాతవార్త:** యోగా సాధన మానవునిలో ఒక దినచర్యలో ఒక భాగం అని ఎంపిడిఓ సుబ్రమణ్యంశర్మ, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఫ్యారడైజ్ ఫంక్షన్ హాలులో ట్రైనర్లుచే యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మట్లాడుతు ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక,శారీరక రుగ్మతులకు గురి అవుతున్నారని, రోజుకు ఒక గంట యోగా, ధ్యానం చేయడం ద్వార వీటిని దూరం చేయవచ్చునని వారు తెలిపారు. వచ్చే నెల 21న వరకు యోగాపై కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి రూ.5 వేలు విరాళం

**బనగానపల్లె, మే 27, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో వడ్డెపేట కాలనీలో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి కర్నూలులో వున్న శ్రీనగర్ కాలనీ వాసులు ఉవ్వల లక్ష్మమ్మ రూ.5వేలు మంగళవారం విరాళంగా ఇవ్వడం జరిగింది.వీరికి వీరి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని వడ్డెర సంఘం సభ్యులు కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నగరూరులో రీ సర్వేపై ఆర్డీఓ తనిఖీ

**ఆస్పరి, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నగరూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ తనిఖీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లోడుతు గ్రామంలో రీ సర్వేను సక్రమంగా పూర్తిచేసి రైతులకు హొద్దులు చూపాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే నగరూరులో 25వ నెంబర్ రేషన్ దుకాణం,బినిగేరి గ్రామంలోని 4వ రేషన్ దుకాణాన్ని తనిఖి చేసి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రామేశ్వరరెడ్డి,రీ సర్వే డిప్యూటి తహాసిల్దార్ భీమేష్, ఆర్.ఐ.రంగస్వామి,విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి




**ఆలూరు, మే 27, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సంధర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను మరచి ప్రజలపై అధిక విధద్యుత్ చార్జీలు వేయడం, అదే విధంగా స్మార్ట్ మీటర్లను ఎన్నికల ముందు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత స్మార్ట్ మీటర్లను బిగించి పైద ప్రజలపై భారం వేశారని సిపిఎం నాయకులు విమర్శించారు. మంగళవారం పట్టణంలోఇ జ్యోతిబసు భవన్‌లో జరిగిన ప్రాంతీయ కమిటీ నారాయణస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, ఈ సంధర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతు సిపిఎం పార్టీ రాష్ట్రవాప్తంగా స్మార్ట్ మీటర్ల వలన ప్రజలకు కలిగే నష్టాన్ని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తామని, ప్రీఈపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల విధ్యుత్ అనేది పేద ప్రజానికానికి అందని ద్రాక్షగా మారుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధ్యుత్ కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా విధనాలు చేస్తూ ఆదాని అంబానీలకు ఊడిగం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో విధ్యుత్ స్మార్ట్ మీటర్లను గ్రామీణ ప్రాంతాల్లో బిగిస్తే సిపిఎం పార్టీ ప్రజలను చైతన్యం చేసి మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించేలా చేస్తామని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో నాయకులు పి.హానుమంతు, ఎస్.వేంకటేశ్వవర్లు, కృష్ణమూర్తి, రత్నమ ్మ, విఠల్, ధనుంజయ్, ప్రేమ్‌రాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మహానాడుకు బయలుదేరిన తమ్ముళ్లు



**ఆదోని మే 27 ప్రభాతవార్త :** ఆదోని మాజీ ఇంచార్జ్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో మహానాడుకు బయలుదేరిన ఆదోని తెలుగు తమ్ముళ్లు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఎక్స్ ఎంపీపీ మురళి, జిల్లా తెలుగు యువత నాయకులు గుడిసె రామకృష్ణ, ఎక్స్ సర్పంచ్ ఎంపీటీసీ మహాదేవ, 64 బూత్ ఇంచార్జ్ మహాదేవ, బాబురావు చిరంజీవి వెంకటేష్ పురుషోత్తం ముని, రాఘవరెడ్డి భరత్ కుమార్ ఓంకార్ ఖాసిం సుధాకర్ అశోక్, నాగేంద్ర చంద్ర విజయ్ చిట్టి వెంకటరమణ జగదీష్ శివవర్మ తుకారం నాగరాజ్ లక్ష్మీనారాయణ, సలకలకొండ ఈరన్న, బైచిగేరి అంజి, సవారయ్య మల్లయ్య సుంకన్న తిమ్మప్ప కుప్పగల్లు హనుమంతు ఆంజనేయులు పాడేగల్లు రామాంజి బల్లె కల్లో రామాంజనేయులు, రామానాయుడు, సీతారాం సాయికుమార్ గౌడ్ తదితరులు

# రేషన్ దుకాణాల్లో రేషన్ సరుకులు పంపిణీ..!

**తాసిల్దార్ గీత ప్రియదర్శిని**



**పెద్దకడబూరు మే 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎండీయూ వాహనాలను రద్దు చేయడంతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు నిత్యావసర వస్తువులను అందజేస్తారని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జూన్ 1 నుంచి 15 వరకు రేషన్ కార్డుదారులకు డీలర్ల వద్దనే రేషన్ దుకాణాల్లోనే సరుకులు అందజేస్తారన్నారు. ఉదయం 8 నుంచి 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జెర్మియా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

# కిశోర బాలికలు బలమైనా ఆహారం తీసుకోవాలి

**తుగ్గలి, మే 27, ప్రభాతవార్త:** కిషోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలని సిడిపిఓ లలిత తెలిపారు. మంగళవారం తుగ్గలి మండలం జొన్నగిరిలోని దేశాయి తాండా అంగన్వాడీ కేంద్రంలోని కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగామాన కల్పించారు. ఈ సంధర్భంగా సిడిపిఓ లలిత మాట్లాడుతు కిశోర బాలికలు చదువు ఆరోగ్యంపై ప్రత్యేకక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కిశోర బాలికలు రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు.అంతే కాకుండా ప్రతి నెలలో జరిగే రుతుక్రమంపై అపోహాలు ఉండకూడదన్నారు. బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. 18 ఏళ్ళు నిండిన తరువాతనే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంబిక, త్రివేణి, అంగన్వడీ కార్యకర్తలు, ఆయాలు, కిశోర బాలికలు పాల్గోన్నారు.

# రీసర్వేలో అభ్యంతరాలను పరిష్కరించండి

**–ఆర్‌డిఓ భారత్‌నాయక్**

**ఆలూరు రూరల్, మే 27, ప్రభాతవార్త**

రీసర్వే జరిగిన గ్రామాల్లో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పత్తికొండ ఆర్‌డిఓ భారత్‌నాయక్ సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆలూరు, హాలహర్వి మండలాల విఆర్‌ఓలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాల్డఉతూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్క రైతు భూములు కోల్పోకుండ జాగ్రత్తలు వహించాలన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే దిశగా సచివాలయ సర్వేయర్లు, రెవెన్యూ అధికారలు చూడాలన్నారు. సమావేశంలో తహశీల్దార్లు గోవింద్‌సింగ్, లక్షీ ్మ, డివిజనల్ సర్వేయరు భాస్కర్, ఆర్ఐ బసవన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ కమీషనర్‌కు అస్వస్థత

**–ఇండస్ గుండె ఆసుపత్రిలో చికిత్స –పరామర్శించిన ఎన్ఎండి.ఫిరోజ్**



**నంద్యాల, మే 27, ప్రభాతవార ప్రతినిధి**

నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఇండస్ గుండె ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ హుటాహుటిఇన ఇండస్ ఆసుపత్రికి చేరుకుని కమీషనర్‌ను పరామర్శించారు. గుండెకు స్టంట్ వేసినట్లు వైద్యులు ఫిరోజ్‌కు తెలిపారు. కమీషనర్ ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి, ఆరోగ్యంపై భయపడకండి అని ఎన్ఎండి.ఫిరోజ్ సూచించారు.

# యోగా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

**చాగలమర్రి, మే 27, ప్రభాతవార్త**

జూన్ 21న అంతర్జాతీయ యోగా డే సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ రాజేం ద్రప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులకు సిబ్బందికి మంగళవారం యోగాడే శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా డే రోజున అధికారులను, సిబ్బందిని మండల గ్రామాల ప్రజలను సమైక్యపరచి భారీ ఎత్తున యోగాడేలో పాల్గొనే విధంగా పొగ్రాములు కల్పించి ప్రజలందరినీ యోగాడేలో పాల్గొనే విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహి స్తున్నా మన్నారు. ఇందులో భాగంగా మంగళవారం యోగా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించామ న్నారు. ఈ యోగా శిక్షణలో అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మండల ప్రచార కమిటీ అధ్యక్షునిగా రాఘవేంద్రారెడ్డి

**వెలుగోడు, మే 27, ప్రభాతవార్తః** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ వెలుగోడు మండల ప్రచార కమిటీ అధ్యక్షునిగా ఎం రాఘవేంద్రారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదేశాలతో అదిష్టానం ఎన్నికచేసి ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా రాఘవేంద్రారెడ్డి మట్లాడుతూ తనను మండల ప్రచార కమిటీ ఎన్నికచేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నా ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్నందుకు పార్టీ కార్య క్రమాల ప్రచారంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. పార్టీ అదేశాలను అనుసరిస్తు జగన్‌మోహన్‌రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, వంగాల నాగేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కడుపు నొప్పి తాళలేక మహిళ అత్మహాత్య

**తుగ్గలి, మే 27, ప్రభాతవార్త:** మండలంలోని జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పి.కష్ణవేణి (47) గతత రెడు సంవత్సరాలుగా కడుపు నొప్పితో భాధపడుతు ఉండడంతో కుటుంబసభ్యులు వైద్యశాలలో చూపించిన తగ్గక పోవడంతో ఆమె జీవితంపై విరక్తి చెంది విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన కుటుబసభ్యులు గుత్తి వైద్యశాలకు తరలించి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతురాలు తమ్ముడు జయరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# ఘనంగా జవహార్‌లాల్ నెహ్రూ, ప్రకాశం పంతులు వర్ధంతి

**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్తః**

భారత దేశ మొదటి ప్రధాని కీ.శే. జవహార్‌లాల్ నెహ్రూ, సంఘకర్త కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ కార్యదర్శి ప్రకాష్ పాల్గొన్నారు. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్న డ్రాయింగ్ మాస్టర్ సుధీర్ రాజు, యాగంటి ఈశ్వరప్పలు హాజరయ్యారు. ముందుగా కార్యదర్శి కె ప్రకాష్ టీచర్లు కలిసి నెహ్రూ, వీరేశలింగం చిత్రపటాలకుపూలమాలలు వేసి వారి గురించి దేశానికిచేసిన గొప్పసేవలను వివరిస్తు మనమందరం వారి చూపిన అభివృద్ధి మార్గంలో ఉంటూ దేశాన్ని కాపాడుకుంటే మనమందరం అభివృద్ధిలోకి రావాలని వారి గురించి కొనియాడారు. అనంతరం సుదీర్, యాగంటి ఈశ్వరప్పలు మాట్లాడుతూ నెహ్రూ మొట్టమొదటి ప్రధానిగా ఉంటూ బారతదేశాన్ని ముందుకు తీసుకుకెళ్లాడానికి కందుకూరి వీరేషలింగం చేసినసేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డిప్యూటి లైబ్రేరియన్

# ప్రజలు, ప్రజా సంఘాల అభిప్రాయాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు..

**-రెండు మండలాలకు కనెక్టివిటిగా ఉన్న నేషనల్ హైవేపై సర్వీసురోడ్డు నిర్మించాలి**

**-మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**



**పాములపాడు (రూరల్), మే 27, ప్రభాతవార్త:** పాములపాడు, కొత్తపల్లె మండలాల ప్రజలు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు గత కొంతకాలంగా పాములపాడు కొత్తపల్లె మండలాలకు కనెక్టివిటిగా ఉన్న జాతీయ రహదారిపై సర్వీసురోడ్డు నిర్మించాలని నేషనల్ హైవే అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికి, నేషనల్ హైవే రహదారిపై నిరాహారదీక్షకు కూర్చునప్పటికి వారి అభిప్రాయాలను నేషనల్ హైవే అధికారులు ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి నేషనల్ హైవే అధికారులపై ఆగ్రహం వ్యక్తపరిచారు. మంగళవారం పాములపాడు, నుండి కొత్తపల్లెకు వెళ్లె ప్రధాన రహదారి వద్ద జాతీయ రహదారి కల్వర్టు నిర్మాణం, రోడ్డు నిర్మాణాన్ని లబ్బి వెంకటస్వామి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల సౌకర్యార్థం ప్రజలు, ప్రజా సంఘాల కోరిక మేరకు సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నేషనల్ హైవే అధికారులు సమస్యను పెడచెవినపెట్టి ద్వంద వైఖరి వహించారని ఆయన అన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలువగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జాయింట్ కలెక్టర్‌కు సమస్యను పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం కొలనుభారతి, సప్తనదులు సంగమం సంగమేశ్వర పుణ్యక్షేత్రం ఈరెండు పుణ్యక్షేత్రాలకు నిత్యం పాములపాడు నుండి కొత్తపల్లె మీదుగా ఈ రహదారిపై భక్తులు, పర్యాటకులు వెళ్తుంటారన్నారు. అదేవిధంగా కొత్తపల్లె మండలంలోని దాదాపు 30గ్రామాలకు కర్నూలు వెళ్లాలంటే కొత్తపల్లె నుండి పాములపాడు మీదుగా వెళ్తారని నిత్యం రద్దీగా ఉన్న ఈరోడ్డుకు నేషనల్ హైవే జాతీయ రహదారికి సర్వీసురోడ్డు తప్పని సరిగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. నేషనల్ హైవే అధికారులు ఈసమస్యపై సత్వరమే స్పందించాలని తెలిపారు. అలాగే జాతీయరహదారి కాంట్రాక్టర్ ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తెలుగుగంగ నాపరాయి మెత్తరాయి కంకరగా వేసి రోడ్లు నిర్మించారని నాణ్యత ప్రమాణాలపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సుభద్రమ్మకు నాయకులు, రైతులతో కలిసి లబ్బి వెంకటస్వామి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, టి నాగరాజు, చెలిమిల్ల సర ్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, చెలిమిల్ల ఎంపీటిసి సురేష్, రైతు విభాగం నాయకులు అబ్బయ్య, బీసీసెల్ నాయకులు గోపాల్, ఆర్టీఐ నాయకులు శివలింగం, జనార్థన్, లక్చుల గౌడ్, ఎస్ బాషా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి టి వెంకటేశ్వర్‌రావు, రాము, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎస్ఐ 11వ వార్షికోత్స వేడుకలు



**నందికొట్కూరు,మే 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్డెమన్ గ్రామంలో దక్షిణ ఇండియా సంఘం చర్చి11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో గార్గేయపురం సి.ఎస్.ఐ.ఫాస్ట్రేట్ చైర్మన్ కిరణ్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి పాపులను ద్వేషించకు పాపాలనుదేవషించు అన్న ప్రేమమూర్తి ఏసుక్రీస్తు అంటూ తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులకు ప్రభోజనం అందజేశారు. సిఎస్ఐ చర్చి గురువు పదోన్నతిపై వెళ్ళిన రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్తానిక సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా మాస్టర్ ట్రైనర్‌గా నీరజ

**- రుద్రవరంలో యోగాపై శిక్షణ**

**రుద్రవరం, మే 27, ప్రభాతవార్త:**



మండలకే ంద్రమైన రుద్రవరంలోని మండలపరిషత్ కార్యాలయం నందు మంగళవారం యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ యోగాశిక్షణకు రుద్రవరం మండలానికి సంబంధించి మాస్టర్‌ట్రైనర్‌గా నీరజను, అసిస్టెంట్ ట్రైనర్‌గా కాశిరెడ్డిని నియమించారు. వీరు యోగాకు సంబంధించి వివిధరకాల ఆసనాలను నేర్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, మండలపరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు. 21వ అంతర్జాతీయ యోగా శిక్షణ కార్యక్రమానికి డైరెక్టర్ జిఎస్‌డబ్ల్యుఎస్, ఆయుష్‌డైరెక్టర్ వారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు యోగా రిజిస్ట్రేషన్ ఎలా చేయాలో సూచనలు, సలహాలు అందించారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటిసురేష్ నియామకం



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటిసురేష్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్(ఐఆర్ఎ) జాతీయకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు జాషువా,జయప్రకాష్ నారాయణ, లెజెండ్ శ్రీనులు హర్షం వ్యక్తం చేశారు. ఇండియన్ రిపోర్టర్స్ జాతీయ కార్యదర్శి జాషువా ఆధ్వర్యంలో నంద్యాలలోని అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిని రాష్ట్రప్రభుత్వం, రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాత్రికేయరంగంలో ఎంతోఅనుభవం ఉన్న ఆలెపాటి సురేష్‌ను నామినేటెడ్ పదవుల్లో భాగంగా ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయరంగంలో ఉన్నత ప్రమా ణాలను కాపాడటానికి, జర్నలిస్టుల సంక్షేమానికి ఆలపాటిసురేష్ కృషి చేస్తారన్న విశ్వాసం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉన్నటువంటి ప్రత్యేక చట్టాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తున్న అక్రిడేషన్ విషయంలో చిన్న,పెద్ద పత్రికలనే తారతమ్యం లేకుండ ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చే విధంగా చూడటంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించే ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. దానిని ఆచరణలోనికి తీసుకొచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ ముఖ్యమంత్రితో చర్చించి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, ఉపాధ్యక్షుడు విజయ్‌బాబు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు,పాల్గొన్నారు.

# ఇళ్లస్థలాల కోసం జూన్2 న ధర్నా

**-జూన్2న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నంద్యాలకు రాక**



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణప్రాంతాల్లో మూడు సెంట్లచొప్పున నివాస యోగ్యమైన ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ జూన్2న నంద్యాల తహశీల్దారు కార్యా లయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కోరుతున్నారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార ్యదర్శి రామకృష్ణ హాజరవుతున్నందున అర్జీదారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం సాయిబాబానగర్‌లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఇళ్లస్థలాల అర్జీదారుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టి ఏడాది గడుస్తున్నా నేటికి ఇళ్లస్థలాలపై స్పష్టత లేదన్నారు. వెంటనే ఇళ్లస్థలాలు అందించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరుచేయాలన్నారు. పట్టణప్రాంతాల్లో ఇల్లులేని నిరుపేదలు అద్దెఇళ్లలో మగుతున్నారన్నారు. అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాల నిర్మాణానికి ఒక రూపాయి కూడ కేటాయించని ఫలితంగా కనీసవసతులు లేక టిడ్కో గృహాలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయన్నారు. గతంలో గ్రామవార్డు సచివాలయాల్లో ఇచ్చిన అర్జీలపై ప్రశ్నించాలన్నారు. జూన్2న నిర్వహించే ధర్నాకు ఇళ్లస్థలాల అర్జీదారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, మహిళారైతు సంఘం జిల్లా అధ్యక్షురాలు జి.లక్ష్మిదేవి, రైతుసంఘం జిలా ్ల కార్యదర్శి జి.సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, మహిళాసంఘం నాయకురాలు సుశీలమ్మ,ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు భూమానిశ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్,సహాయకార్యదరి ్శ ఎస్.జిలానీబాష, ఆదర్శనగర్‌శాఖ కార్యదర్శి చాంద్‌బాష,బయటిపేట శాఖ కార్యదర్శి సాలమద్దిలేటి,చాంద్‌బడాశాఖ సహాయకార్యదర్శి మాభాష,సలీంనగర్‌శాఖ సహాయకార్యదర్శి సుబ్బరాయుడుతోపాటు ఇళ్లస్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

# బాలికలను ఉన్నతంగా చదివించాలి

**-ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మ**



**మంత్రాలయం, మే 27, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు బాలికలను ఉన్నతంగా చదివించాలని ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మ అన్నారు. మంగళవారం మంత్రాలయంలోని 4వ అంగన్‌వాడి కేంద్రంలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా సిడిపిఓ మాట్లాడుతూ ఎక్కువగా తల్లిదండ్రులు బాలలను ఉన్నత విద్య చదివిస్తారని అయితే ఇది మంచిపద్దతి కాదన్నారు. బాలికలను కూడా ఉన్నతంగా చదివించాలని కోరారు. అదేవిధంగా అనేక రంగాల్లో నైపుణ్యాలు,సైబర్ నేరాలు,ఆన్‌లైన్ భద్రత తదితర అంశాలపై వివరించారు. ఈకార్యక్రమాలు ఈనెల 2వ తారీఖు నుండి జూన్ 10వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వీరగోవిందమ్మ,పిహెచ్‌సి.జ్యోతి,అంగన్‌వాడి టీచర్ శ్వేత,సుజాత,లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగాంధ్ర వేడుకలు



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో యోగాంధ్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యదరి ్శ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది చేత యోగాసనాలు వేయించారు. యోగా చేయడం వలన ప్రజలకు మంచిని వివరించారు. యోగా ప్రతిఒక్కరి జీవితంలో ఓభాగం కావాలన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయాలని ఆదేశించారు. యోగా చేయడంతో ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లలో పాలుపంచుకున్న కోవెలకుంట్ల నేతలు



**కోవెలకుంట్ల, మే 27, ప్రభాతవార్త:** కడపలో మూడురోజుల పాటు నిర్వహిస్తున్న మహానాడుకు సంబంధించి మొదటిరోజు సహచరులతో బయలుదేరి సభాస్థలిలో ప్రముఖులతో కలిసి ఏర్పాట్లలో కోవెలకుంట్ల టిడిపినేతలు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల యువ నాయకులు గడ్డం అమరనాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్లశ్రీరాములు, గడ్డంరామక్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త:** యోగా సాధనతోనే సంపూర్ణ అరోగ్యం సాధ్యమని ఆయుష్ డాక్టర్. అమర్నాథ్, ఎంపిడిఓ విశ్వమోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీశక్తి భవనం నందు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మాస్టర్ ట్రైనర్లచే యోగాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మట్లాడుతు ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక,శారీరక రుగ్మతులకు గురి అవుతున్నారని యోగా,ధ్యానం చేయడం ద్వార వీటిని దూరం చేయవచ్చునని వారు తెలిపారు. వచ్చే నెల 21న వరకు యోగాపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడివో శ్రీహరి, ఏవోమహబూబ బాష, యోగా మాస్టర్లు రంగస్వామి, లక్ష్మికాంత్, జయలక్ష్మమ్మ, శ్రీలేఖ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# శనగలబసవన్న స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, మే 27 ,ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారం నాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వం స్వామికి(శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

# అనారోగ్యంతో రిటైర్డ్ విఆర్ఓ మృతి

**- నివాళులర్పించిన వైసిపి నాయకులు ప్రదీప్‌రెడ్డి**



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన రిటైర్డ్ విఆర్ఓ వీరన్నగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవార ం రాత్రి మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి మృతిచెందిన విఆర్ఓ కుటుంబాన్ని పరామర్శించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి మంగళవారం విఆర్ఓ కుటుంబాన్ని పరామర్శించారు. వీరన్నగౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ అంజనేయులు,మాజీ సర్పంచ్‌లు గంగుల వెంకటేష్,అల్లింగప్ప,ఎంపిటిసి రామాంజినేయులు,నాగేంద్ర,దానియేలు ఉన్నారు.

# మహిళా మిస్సింగ్: కేసు నమోదు..



**కోసిగి, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోసిగిలోని దుర్గానగర్ వీదికి చెందిన హరిజన ప్రమీలమ్మ అనే మహిళ మిసి ్సంగ్ అయినట్లు పోలీసులు తెలిపారు..గత వారం రోజులక్రితం ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు..గ్రామానికి చెందిన ప్రమీలమ్మ(52)కు గత కొద్ది కాలంగా మతిస్థిమితం సరిగా లేదని, దీంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిందన్నారు..గత 13 సంవత్సరాల క్రితం తన భర్త హరిజన ఆదోని ఈరన్న మృతి చెందడంతో మనస్తాపానికి గురై అప్పటి నుండిమతిస్థిమితం కోల్పోయిందన్నారు..ఈ విషయంలో పలుమార్లు మానసిక వైద్యుడి ద్వారా చికిత్స చేయించడం జరిగిందని, అయితే వారం రోజుల క్రితంఇంటో ఎవరు లేని సమయంలో టీ తెస్తానని ఇంటి వద్ద నున్న ఒక చిన్నపాపకు చెప్పి వెళ్లిందని అప్పటి నుండి కనిపించడం లేదన్నారు..తమ బంధువులదగ్గర ఇతర సమీప చుట్టాల వద్ద విచారణ చేసినా ఫలితం లేదనా ్నరు..కావున తప్పిపోయిన మహిళను వెతికించాలని కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు..ఎక్కడైనా ఈమె కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.. సమాచారం అందించాల్సిన సెల్‌ఫోన్ నెంబర్లు.. 9121101155..,9985328667కు ఫోన్ చేసి తెలియజేయగలరని కోరారు..

# మహానాడుకు తరలివెళ్లిన టిడిపి నాయకులు



**పాములపాడు (రూరల్), మే 27, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు కడప జిల్లాలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలుగుతమ్ముళ్లు ఉత్సాహంగా తరలివెళ్లారు. మూడు రోజులుగా జరిగే మహానాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రితో సహా వివిధ శాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, రాష్ట్ర నలుమూలల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే కార్యక్రమానికి మండలం నుండి కూడ ఎంతో ఉత్సాహంగా తెలుగుతమ్ముళ్లు తరలివెళ్లారు. టిడిపి పార్టీ భవిష్యత్తు కార్యచరణ, ప్రభుత్వం రాబోయే నాలుగు సంవత ్సరాల్లో ప్రజలకు చేసే పథకాల ప్రణాళిక వివరణపై మహానాడులో చేసే ప్రణాలికై ఎంతో అసక్తిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలుసుకునేందుకు మహానాడు కార్య క్రమానికి తరలివెళ్లారు. టిడిపి నాయకులు బి వెంకటేశ్వర్‌రావు, బి చంద్రశేఖర్, గోవింద్, పూసల కృష్ణయ్య, లింగేష్ గౌడ్, ఆదిరెడ్డి, నారాయణ, వివిధ గ్రామాల నాయకులు మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# కడపగడ్డపై జరుగుతున్న మహానాడును విజయవంతం చేయాలి

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ పిలుపు**



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల నుంచి మహానాడు చివరిరోజైన ఈనెల 29న 10గంటలకు నందమూరి ఎన్‌టిఆర్, బాలకృష్ణ అభిమానులు, ఎన్ఎండి యువసేన నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గత ఎన్నికల్లో మంత్రి ఫరూక్ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త తరలిరావాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదరి ్శ ఎన్ఎండి.ఫిరోజ్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 10వేలమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, మంత్రి ఫరూక్ అభిమానులు భారీగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని కోరారు. నంద్యాల టిడిపి కార్యకర్తలకు నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు 210 ప్రైవేటు, ఆర్‌టిసి బస్సులు సిద్దం చేసినట్లు ఎన్ఎండి.ఫిరోజ్ తెలిపారు.

# యోగాతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

**గోనెగండ్ల,మే, 27,ప్రభాతవార్త:** యోగా తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అని ఎంపీడీవో మణిమంజరి ,ఈవోఆర్‌డీ అనంతశయన అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎంపీడీవో మణిమంజరి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామ పురవీదుల గుండా యోగా ప్రాముఖ్యతన వివరిస్తు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్రగా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామం లో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అందుకు ఆయా గ్రామాల అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇందరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అంతా జూన్21లోపు పూర్తి చేయాలన్నారు. చివరిలో మంత్రాలయంలో 15వేల మందితో యోగా కార ్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కార్యదర్శులు,వెలుగు సిబ్బంది,సచివాలయం ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు



**వెల్దుర్తి, మే27, ప్రభాతవార్త:** కడపలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌ల సారథ్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి వెల్దుర్తి మండలం నుంచి మంగళవారం తెలుగు తమ్ముళ్లు బస్సులు, వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. స్థానిక తెదేపా కార్యా లయం నుంచి జిల్లా తెదేపా నాయకులు బొమ్మి రెడ్డిపల్లి సుబ్బ రాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్‌తో కలిసి కడపకు బయలు దేరుతున్న బస్సుకు జెండా ఊపి పంపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీరెడ్డి,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులు కోదండపాణి,కలుగోట్ల రామక్రిష్ణ,రాఘవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

**- మహానాడుకు తరలిన తెదేపా నాయకులు,కార్యకర్తలు...**

కడపలో 3 రోజుల పాటు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మంగళవారం వెల్దుర్తి మండలం నుంచి తెదేపా నాయకులు,కార్యకర్తలు మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు, వాహనాలలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,సూదేపల్లి సర్పంచ్ జయరాముడు,ఎస్సీ సెల్ కర్నూలు పార ్లమెంట ్ నాయకులు వీరభద్రుడు,కొత్తూరు క్రిష్ణ,సిద్ధనగట్టు వెంకటేశ్వర్లు,రంగస్వామి,హరిక్రిష్ణ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో మండలస్థాయి యోగ శిక్షణ తరగతులు



**వెల్దుర్తి,మే27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఇండియన్ పెట్రోల్‌బంక్ ప్రక్కన గల షెడ్డులో మంగళవారం యోగాంధ్ర సంబంధించి మండల స్థాయి శిక్షణ తరగతులు శిక్షకులతో నిర్వహించినట్లు వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీలా ్దర్ చంద్రశేఖర్‌వర్మ,ఇఓఆర్ ్డ రవికిశోర్,ఎంఇఓ-2 రమేష్,హోమియోపతి వైద్యురాలు డాక్టర్.భారతి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాలకు కలిపి వెల్దుర్తిలోనే 3 రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఒ క్కో సచివాలయం నుంచి 9 మంది చొప్పున 162 ఈ శిక్షణకు హాజ రయ్యారన్నారు. ఈ యోగ కార్యక్రమంతో అందరికి ఆరోగ్యం,శాంతి చేకూరుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మ ండలంలోని ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళ పోలీస్, డిజిటల్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, విఓఏ, ఫీల్డు అసిస్టెంట్, మేటి, అంగన్‌వాడీవర్కర్, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- జిల్లానాయకులు నాయకల్లు బాబ్జీ**



**వెల్దుర్తి,మే27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో జూన్1న ఆదివారం నిర్వహించే జనసేన క్రియాశీలక సభ్యత్వ సమావేశానికి మండలంలోని జనసేన సైనికులు,కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూఈ కార్య క్రమానికి జనసేన సభ్యత్వం చేసుకున్న వారంతా హాజరై సభ్యత్వం కార్డు తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. ఈ సమావేశం వెల్దుర్తి పట్టణ సమీపంలోని హైవేలో ఉన్న ధాబాలో నిర్వహిస్తున్నామన్నారు.

# బ్రహ్మగుండం ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

**వెల్దుర్తి,మే7,ప్రభాతవార్త:** బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం క్రిష్ణాపురం గ్రామ సర్పంచ్ యల్లస్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**- ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి**

**- బీజేపీ నాయకులు**

**ఆదోనిలీగల్, మే27, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.కృష్ణ గ్రేడ్-1 కమిషనర్‌గా ఇటీవల పదోన్నతి పొందారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించారు. శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ పదోన్నతి పొంది తిరిగి ఆదోని మున్సిపల్ కార్యాలయంలోనే కొనసాగడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని బీజేపీ నార్త్ టౌన్ ఉపాధ్యక్షుడు బావాజీపేట 2వ వార్డు కౌన్సిలర్ ఎ.వి.సురేష్, ఆర్‌టీఐ రాష్ట్ర నాయకులు, బీజేపీ నాయకులు హుసేనప్పయాదవ్, బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లోకేష్‌కుమార్, మార్కెట్ కమిషన్ అధ్యక్షులు, సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, యువ నాయకులు సురేంద్ర, వీరాంజనేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

: శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి..

: శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్



కర్నూలు, మే 27, ప్రభాతవార్త. :
శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు.. శిశు గృహ అంతా కలియ తిరిగారు. లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు... శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు.. శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు.. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు. శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు

- పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న గొప్పనాయకుడు నారా లోకేష్
- 5 ఏళ్ళల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చితిరుతాం
- కడప మహానాడులో పేర్కొన్న మంత్రి టీజీ భరత్



కర్నూలు హాస్పిటల్, మే 27, ప్రభాతవార్తః
సిఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం ఉండడం మన అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కడపలోజరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్. దేశ విదేశాల్లో ఆయన గురించి గొప్పగా చెప్పు కుంటారు. అలాంటి వ్యక్తి సిఎంగా ఉండడం ఏపీ ప్రజలకు గొప్పవరం. ఇక మంత్రి నారా లోకేష్యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తరువాత పాదయాత్ర ఉండదన్నారు. కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కిలోమీటర్ల పాదయాత్రచేశారు నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారు. వారి కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడుచర్యలు తీసు కుంటారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంతభాదపడ్డారో అందరికి తెలుసు. నేడు టిడిపి ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారి శ్రామిక వేత్తలు సంతోషం వ్యక్తం చేసు_న్నారు. 9.40 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈఏడాదిలో మనం సాధించాం. రానున్న నాలుగు సంవత్స్రరాల్లో భారీగా పెట్టుబడులు తీసుకువస్తాం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్నివిధాల ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని



బనగానపల్లె, మే 27, ప్రభాతవార్తః
బనగానపల్లె మండలం యాగంటి పల్లెగ్రామానికి బండి రవీంద్రనాద్‌రెడ్డి మాదాసుపల్లె గ్రామంలో ఉన్న సుంకులమ్మ అమ్మవారి మొక్కుబడి సందర్భంగా విందు కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అలాగే అవుకు మండలం వైఎస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు మంగళవారం హాజరయ్యారు. వారు అక్కడికి చేరుకోగానే పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యాగంటిపల్లె గ్రామ వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, ఎస్ కళాధర్‌రెడ్డి, యామా సుధాకర్‌రెడ్డి, బండి రామనాథరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, కొప్పెర్ల బోయ వెంకటరాముడు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురుగు తొలగించండి



చాగలమర్రి, మే 27, ప్రభాతవార్త
మండలంలోని మల్లివేముల గ్రామంలోని ఎస్‌సికాలనీ కొద్దిపాటి వర్షానికే జలమయమైంది. గ్రామంలోని ఎస్‌సికాలనీలో మురికికాలువలు లేకపోవడంతో మురికినీరంతా కాలనీలో నిలిచిపోయి ప్రమాదకరంగా మారింది. నీరు నిల్వ లేకుండ చేయండని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ మురికినీరు నిల్వ ఉండటంతో విషపురుగులు, ప్రమాదకరమైన దోమల బెడద అధికమైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వైద్యపరికరాల కొనుగోలు పర్చేస్ కమిటీ సమావేశం



కర్నూలు హాస్పిటల్, మే 27, ప్రభాతవార్తః
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పర్చేస్ కమిటీ లో పలుముఖ్యమైన వైద్యపరికరాలు కొనుగోలుకు సంబంధించి కార్యచరణ రూపొందించారు. అందులో భాగంగానే ముఖ్యంగా కొనుగోలు చేసే వైద్యపరికరాలు హరిజంటల్ అటో క్లియర్, ఎయిర్ కంప్రెసర్, ఏఎంసిలో ఆక్సిజన్ పానెల్, రెండు హిమోడయాలసిస్ మిషిన్లు కొనుగోలు చేయడానికి కమిటీ అమోదించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెకటేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పెషేంట్లకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

## నగర సుందరీకరణను పాడుచేస్తే కఠిన చర్యలు

– కమిషనర్‌రవీంద్రబాబు



కర్నూలు మున్సిపల్, మే 27, ప్రభాతవార్తః
నగరంలోని కూడళ్ళపై డివైడర్లపై ప్రభుత్వ ఆస్తులపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించి నగర సుందరీకరణను పాడుచేస్తే సంబందిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు తెలిపారు. ప్రధాన కూడళ్ళపై డివైడర్ల మధ్యలోని స్థంబాలపై గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల లక్షలాది ప్రజా ధనంతో చేపట్టిన సుందరీకరణను పాడుచేస్తున్నారని పేర్కొన్నారు. కావునా రాజకీయ పార్టీలు మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేట్‌సంస్థలు నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఏవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు అటంకం కలిగిస్తే వారిపై మున్సిపల్ కౌన్సిల్ నం. సిఆర్ నం.78 ప్రకారం జరిమాన విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# జలమయమైన రోడ్లు.. పట్టని అధికారులు..!



ఎమ్మిగనూరు మే 27 ప్రభాతవార్తః
ఎమ్మిగనూరు పట్టణం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పి. గోవిందు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తేరుబజార్ నందు టోపయ్య గుడి దగ్గర ఇటీవల కాలంలో రోడ్డు నిర్మాణం జరిగిందని తెలిపారు. అయితే రోడ్డు నిర్మాణ సందర్భంగా పద్మ శాలి కళ్యాణమంటపం ముందు గ్యాప్ పెట్టడం వల్ల వర్షపు నీరు బయటికి వెళ్లడానికి డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల వర్షపు నీరు స్టోరేజ్ అయితుంది. రోడ్డు వేసే సందర్భంగా స్థానిక ప్రజలు ఈ సమస్యను మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదు. రోడ్డు వేసిన కాంట్రాక్టర్ దృష్టికి స్థానిక ప్రజలు ఈ సమస్యను తెలియజేసిన వారుకు వారు కూడా నిర్లక్ష్యం చేశారు. మున్సిపల్ ఇంజనీర్లు వర్క్ జరిగే ఇటువంటి దగ్గర కనీస పర్యవేక్షణ కూడా లేకుండా సిసి రోడ్లు పబ్లిక్ వర్క్స్ జరుగుతున్నాయి. అధికారుల ఈ నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృధా అవుతుందని వారు ఆరోపించారు. ఏదైనా ఒక సీసీ రోడ్డు కానీ డ్రైనేజీ గాని నిర్మాణం చేసే సందర్భంగా స్థానికంగా ఉన్నటువంటి ప్రజల యొక్క అభిప్రాయాలని తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.దీనికి ప్రత్యక్ష ఉదాహరణ పద్మశాలి కళ్యాణమండపం ముందు వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ గారు, ఇంజనీర్లు సమస్యను వెంటనే గుర్తించి వర్షపు నీరు ఆగిన చోట సీసీ రోడ్డు నిర్మాణం జరగాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో బైపాస్ రోడ్డు, చంద్రయ్య కొట్టాల, పాత హరిజనవాడ, చివారి కాలనీలలో వర్షపు నీరు వచ్చిన సందర్భంగా నీరు స్టోరేజై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ సందర్భంగా అధికారులు దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు రమేష్, స్థానిక ప్రజలు గౌస్, షఫీ, మత్స్య భాష, రాఘవేంద్ర, ఎల్లప్ప, వడ్డే నాగేంద్ర, తదితరులు డిమాండ్ చేశారు.

## ఇదేమి క్యూరింగ్ బాబోయ్..!

- నెలరోజులైనా రోడ్డు క్యూరింగ్ - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టరు
- తొంగిచూడని మున్సిపల్ అధికారులు - ప్రజలకు తప్పని ఇబ్బందులు



నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి
నంద్యాల పట్టణ రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఉన్న పెద్దచర్చి ఎదురు రోడ్డు నుంచి వెంకటాచలం కాలనీ, దేవనగర్ వెళ్లేందుకు ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారు. వివరాలోకి వెళితే. . .పెద్దచర్చి ఎదురురోడ్డు నుంచి వెంకటాచలం కాలనీకి వెళ్లే రోడ్డును గత రెండునెలలుగా కాంట్రాక్టరు సిమెంటు రోడ్డు వేసి క్యూరింగ్ విషయంలో 20రోజులు దాటినా ఇంతవరకు క్లియర్ చేయలేదు. వెంకటాచలం కాలనీ ప్రజలు ఇళ్లకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడే కాంప్లెక్సులో కొన్ని దుకాణాలు, ఇళ్లు నిర్మించుకున్నవారు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే అత్యవసరంగా వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టరు రోడ్డు నిర్మాణానికి సంబంధించి హెచ్చరికలు పెట్టలేదు. ఎటువెళ్లాలో తెలియక కొత్తవారు అయోమయానికి గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుక్యూరింగ్ మట్టిని తొలగించి యథావిధిగా వెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు



## కౌలు రైతులు త్వరగా కౌలు కార్డులను నమోదు చేసుకోండి

: ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక

: గ్రామాలలో కౌలు రైతులకు అవగాహన సదస్సులు కల్పించాం

: రైతు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటాం



**ఆత్మకూరు,మే27,ప్రభాతవార్త:** ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న కౌలు రైతులు త్వరగా కౌలు కార్డులను నమోదు చేసుకునే విదంగా ముందుకు రావాలని ఆత్మకూరు తహాశీల్దార్ రత్నరాధిక తెలిపారు. మంగళవారం ప్రభాత వార్తతో తహాశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కౌలు రైతులకు అవగాహన సదస్సులు కల్పించామని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామాలలో కౌలు రైతులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. సమయం గడవక ముందే తొందరపాటు లేకుండా కౌలు కార్డులను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల సమ్యలను ప్రజా సమస్యలను పరిష్కరించే విదంగా రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. ఖరీప్ సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలకు కౌలు కార్డులు అందించే దిశగా రెవెన్యూశాఖ ముందుకు వెళ్తొందని వివరించారు. కౌలు రైతులకు యాజమాని ఖాతానెంబరు, ఆధార్ నెంబరుతో పాటు అగ్రిమెంటు పత్రాలు జత చేసి రెవెన్యూశాఖ అధికారులకు ఇవ్వాలని సూచించారు. రైతులకు ఏవైన ఆన్‌లైన్ సమస్యలు, భూ సమస్యలు ఉంటే నేరుగా తహాశీల్దార్ దృష్టికి తీసుకోని వస్తే ఆ సమస్యను పరిష్కరించే విదంగా చొరవ తీసుకుంటామని అన్నారు. కొన్ని గ్రామాలలో రైతులకు ప్రజలకు అన్ని విదాలుగా సమస్యల పరిష్కార వేదికగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మరికొన్ని చోట్ల భూ సమస్యలు, ప్రభుత్వ భూములు, పట్టా భూములు వాటిపైన త్వరలోనే రిసర్వే కొనసాగించి గ్రామీణ ప్రాంత ప్రజలకు, రైతులకు శాశ్వత పరిష్కార మార్గం చూపించే విదంగా రెవెన్యూశాఖ ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ద్యలోపం లేకుండ చర్యలు తీసుకోవాలి

- సీజనల్ వ్యాధులు రాకుండ ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలి
- యోగాంధ్రలో అందరు భాగస్వామ్యులు కావాలి : జిల్లా కలెక్టర్



నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి
గ్రామాల్లో పారిశుద్ధ్యలోపాన్ని నివారించేందుకు పారిశుద్ధ్యపనులను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణనీటిసరఫరా, పారిశుద్ధ్యం, ఐహెచ్ఎల్, సోక్‌పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు, చెత్తసంపదతయారీ కేంద్రాలు, తదితర అంశాలకపై డిఆర్ ఇఇ, డిఇఇ, ఎఇ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్‌డిలు, ఎంఆర్‌సిలతో కలెక్టరు సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్‌సి మంజులవాణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో చెత్తాచెదారం పోరుకుపోయిందని, పారిశుద్ధ్యపనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉంచేలా పనులు చేయించాలని ఆదేశించారు. జిల్లాలో 24పర్యాటక కేంద్రాలున్నాయని, వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండ పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీస్థలాల్లో చెత్తవేయకుండ ఎంపిడిఓలు, ఈఓఆర్‌డిలు ఒక పిట్‌ను తవ్వించి చెత్తంతా ఒక చోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడ ట్యాంకుపై రాయించాలని సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిష్టరు కూడ నిర్వహించి చుటు ప్రక్కల ప్రజలతో సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుంచి 170కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్‌పౌడర్ కలపాలన్నది అవగాహన కలిగిఉండాల న్నారు.ప్రతి గ్రామపంచాయతీలో నీటిపరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తాచెదారం ఉండకుండ చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇనైన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా దగ్గరలోని పిహెచ్‌సి, సిహెచ్‌సిలో చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ శాఖ ఆధ్వర్యంలో పల్లెపుష్కరిణి అనే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్దఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రకు సంబంధించి జూన్16న ప్రభుత్వ ఉద్యోగులదరు కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇస్తున్నామన్నారు. ఉద్యోగులందరు తప్పనిసరిగా యోగాంధ్ర యాప్‌లో రిజిష్టరు కావాలని కలెక్టరు ఈఓఆర్‌డిలను ఆదేశించారు. అనంతరం పిఆర్ వన్‌యాప్‌ను ఒపెన్ చేసి అందులో ఈఓఆర్‌డిలు నమోదు చేయాల్సిన

## మహిమాన్వితుడు.. గంజహాళ్ళి బడేసాహెబ్



గోనెగండ్ల,మే,27 ప్రభాతవార్త
కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహాళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమవాస్య రోజున ,ప్రతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అమవాస్య ,గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతారు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు.బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు.ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

## పెట్నికోట గ్రామంలో కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



కొలిమిగుండ్ల, మే 27, ప్రభాతవార్తః
కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో గత 20వ తేది ఉదయం కొప్పుల పెద్ద కొండయ్య నాపరాతి గనిలో కోతమిషన్‌కు కరెంట్‌సప్లయి లేదని పెట్నికోట గ్రామానికి బోయే నాగేశ్వర్‌రావు (40) అనే వ్యక్తి గని ఓనర్ అయిన మరియు అతని కుమారుడి శ్రీరాములు చెప్పిన మేరకు ట్రాన్స్‌ఫార్మర్‌కు వద్దకు కరెంటు తగలించడానికి కరెంట్‌షాక్ కొట్టడంతో కిందపడి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నంద్యాల మరియు కర్నూలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించి మెరుగైన చికిత్సకోసం తిరుపతి రుయా అసుపత్రిలో చికిత్స పొందుతూ 26న కోలుకోలేక మృతిచెందినట్లు మృతుని భార్య బోయ నాగేశ్వరమ్మ గని ఓనర్ పెద్ద కొండయ్య,మరియు అతని కుమారుడు నిర్లక్ష్యం వల్ల నా భర్త కరెంట్‌షాకు గురయి చనిపోయినట్లు వారు ఇచ్చినఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## మండలానికి 1675 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయింపు

– 24 క్వింటాళ్ల కందులు – ఏఓ సురేష్‌బాబు



దేవనకొండ, మే27, ప్రభాతవార్త;
జిల్లా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు దేవనకొండ మండలానికి 1675 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 24 క్వింటాళ్ల కందులు కేటాయించినట్లు ఏఓ సి.హెచ్.సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేరుశనగ క్వింటం పూర్తి ధర రూ.9300 ఉండగా, సబ్సిడీ రూ.3720 పోగా, రైతు రూ.5580 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల చివరి నుంచి విత్తన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డు, పాసు పుస్తకం సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## మహానాడుకు ఆదోని తమ్ముళ్లు.

ఆదోని మే 27 ప్రభాతవార్త. :
మే 27 28 29 తేదీలలో కడపలో జరిగే మహానాడుకు ఆదోని నియోజకవర్గం ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 150 పై చిలుకు సభ్యులు, 25 వాహనాల్లో ఆదోని నుండి కడపలో జరుగుతున్నా మహానాదు ప్రారంభోత్సవ వేడుకలో తొలి రోజు ఆదోని నియోజకవర్గ నాయకుడు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

